ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
శనివారం 9 ఆగస్టు 2025





చిరు జీవితాల్లో వెలుగులు

పిల్లలు బడిలో ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం బాలకార్మికుల వ్యవస్థ విముక్తి కోసం ఏటా ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు చేపడుతోంది. జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పిస్తున్నారు.

ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బడికి దూరమైన వారు, అనాథ పిల్లల ను, బాల కార్మికులను గుర్తించేందుకు ఏడాది రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో తనిఖీ కార్యక్రమాలు చేపడుతోంది. తెలంగాణ రాష్ట్రం అవతరించాక రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూళన, బడి బయట పిల్లలు లేకుండా చేయడం, వీధి బాలలు లేకుండా చేయడం, పరిశ్రమల్లో బాల్యంను బందించకుండా చేయడం, భిక్షాటన చేసే బాలలు లేకుండా చూడడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది.

● **అధికారులతో కూడిన బృందం..**

దీనిలో భాగంగా మహిళా శిశు సంక్షేమ, పోలీసులు, లేబర్ అధికారులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసింది. ఏడాదికి రెండుసార్లు అన్ని పారిశ్రామిక ప్రాం తాలు, దుకాణాలు వంటి వాటిని తనిఖీ చేసి ఇలాంటి పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు గుర్తించడం, పునరావాసం కల్పించడం, పాఠశాలలో చేర్పించడం వంటివి చేపడుతున్నారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్ట మొదటి సారిగా ఈ కార్య క్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్ పేరుతో , జూలై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ పేరుతో కార్యక్రమాలను చేపడుతున్నారు. కాగా 2016 అక్టోబరు 11న కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పడింది. దీంతో 2017 జనవరి నుంచి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ ఏడాది జనవరి1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్, జూలై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్కా న్ కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేశారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే బాల కార్మిక నిరోధక చట్టం కింద యజమానులకు రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరు గుతుందని అధికారులు చెబుతున్నారు.

● **105 మంది గుర్తింపు..**

జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్లలో మొ త్తం 105మంది బాల బాలికలను గుర్తించారు. జిల్లా లో ఈ ఏడాది 11వ విడతగా ఈ కార్యక్రమాన్ని అధి కారులు పకడ్బందీగా నిర్వహించారు. ఈ దాడుల్లో పట్టుకున్న వారిని పాఠశాలల్లో చేర్పించడంతో పాటు వారి తల్లిదండ్రులకు అప్పగిం చినట్లు అధికారులు చెబుతున్నారు. కాగా బాల కార్మికులను పనిలో పె ట్టు కుంటే జువైనల్ జస్టిస్ యాక్ట్ 2015 సెక్షన్ 79 ప్రకా రం కేసులు నమోదు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

- ఈ ఏడాది ఆపరేషన్ స్మైల్‌లో 57..
- ఆపరేషన్ ముస్కాన్‌లో 48మంది గుర్తింపు
- అధికారుల బృందం ఏటా రెండు సార్లు తనిఖీ
- డ్రాప్ అవుట్, బాల కార్మికులకు విముక్తి

పిల్లలను పనిలో పెట్టుకోవద్దు..

- మహేష్, జిల్లా బాలల సంరక్షణాధికారి



ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలను పనిలో పెట్టుకోకూడ దు. పనిలో పెట్టుకున్నట్లయితే యజమాను లపై క్రిమినల్ కేసులు నమోదవుతాయి. తల్లిదండ్రులు సైతం బాల బాలికలను బడికి పంపించాలి. బాల్యాన్ని బంధి చేయడానికి ఎవరు ప్రయత్నించినా ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకుంటుంది. బాల్య వివా హాలు చేయడం కూడా చట్ట ప్రకారం నేరం. బాల్యం వివాహం చేస్తే వధూవరుల తల్లిదండ్రులపైనే కాకుం డా ప్రోత్సహించిన వారిపై కూడా కేసులు నమోద వుతాయి.

11న షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యుడి రాక

ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు సోమవారం షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ రానున్నట్లు కలెక్టర్ వెంకటేష్ దోత్రే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11న మధ్యాహ్నం 12 గంటలకు కాగజ్‌నగర్ పట్టణం లోని ఎస్సీ బస్తీని సందర్శించనున్నామని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాల ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. సంబంధిత శాఖాధికారులు ప్రగతి నివేదికతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

పేకాటరాయుళ్లపై కేసు

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాలెగూడ గ్రామంలో తనిఖీలు నిర్వహించి పేకాట ఆడుతున్న ముగ్గురుని పట్టుకుని కేసు నమోదు చేశామని టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నామని చెప్పారు. వారి నుంచి రూ.800 నగదు, పేకాట కార్డులను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. గ్రామాల్లో పేకాట ఆడుతున్నట్లు గుర్తిస్తే సమాచారం అందించాలని సూచించారు. దాడుల్లో ఎస్సై రాజు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంజీవ్, దేవేందర్, పాల్గొన్నారు.

12న వాహనాల వేలం

కాగజ్‌నగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు మంగళవారం వేలం నిర్వహిస్తామని సీఐ రవి శుక్రవారం ఒక ప్రటకనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు కార్యాలయంలో సంప్రదించాలని సీఐ రవి సూచించారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



:అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

జైనూర్, అగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని రాసిమెట్ట ,జైనూర్ తదితర ఆశ్రమోన్నత పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాల, ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, వసతి గృహాలల్లో సదుపాయలు, విద్యార్థుల స్థితిగతులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అవసరమైన సదుపాయలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయులు చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రదవాహించాలన్నారు. అనంతరం రాసిమెట్టలో ప్రధాన మంత్రి ఆవాస సర్వే ప్రక్రియతో పాటు ఇందిరమ్మ ఇంళ్ల పనులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులు, గర్భిణులకు పోషకాహారం అందిం చాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో మోహన్, ఎంఈవో జాదవ్ మధుకర్, ఐటీడీఏ ఏఈ ఇందిల్‌సింగ్ ఆయా పాఠశాల ప్రధానోఉపాధ్యాయులు పార్వతి బాయి, అనిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్యాంనాయక్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్యాంనాయక్ గురువారం తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు సేవ చేసే ప్రభుత్వ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకుడిగా ఉండి ఎమ్మెల్యే మాట్లాడుతుంటే అడ్డు పడ్డారని అన్నారు. కిరాయి గుండాలతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న కాబట్టే తనను ఎమ్మెల్యేగా గెలిపించారని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిపై ఆ నాయకులు చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పార్టీలో ఉన్న నాయకుడు మరొక పార్టీ నాయకులను విమర్శించేటప్పుడు సంయమనం పాటించాలని సూచించారు. ప్రజాప్రతినిధిగా తాను ప్రజలకు జవాబుదారీగా ఉంటానని చె ప్పారు. కానీ తన వ్యక్తిగత జీవితంపై వ్యాఖ్యలు చేయడం, అసభ్య కరమైన భాష వాడడం సరికాదని తెలిపారు. గిరిజన, ఇతర సంఘాల నాయకుల బుర్స పోచయ్య, కనక యాదవ్‌రావు, రూపులాల్, మర్సు కోల సరస్వతీ, అలీబీన్ అహ్మద్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సమావేశంలో నాయకులు దృపతాబాయి, అజయ్, సంజీవ్, పెంటు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిర్పూర్(యు), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాంనాయక్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గురువారం ఆసిఫాబాద్‌లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆసి ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై శ్యాంనాయక్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. ఇలాం టి వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, మాజీ ఎంపీపీ తోడసం భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచులు ఆర్క నాగోరావు, ఆత్రం ఓంప్రకాష్, పెందోర్ అర్జున్, తోడసం తీర్మాన్‌రావు, వీటీడీఏ చైర్మన్ కుమ్ర భీంరావు నాయకులు లచ్చన్న, అమృత్‌రావు లింబారావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు సరికాదు

కెరమెరి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆదివాసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు భరత్‌భూషణ్ అన్నారు. కెరమెరిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాలను వచ్చి కుమరం భీం జిల్లా వాసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని శ్యాంనాయక్‌ను హెచ్చరించారు. ఆయన వెంట సోము, సకారాం, భీంరావు, రాజు, భీంరావు, రాజు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే దాడి చేయడం సరికాదు

ఆసిఫాబాద్ ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్ర మంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్‌పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని గిరిజన లంబాడాల ఐక్యవేదిక నాయకులు వసంత్‌రావు, రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆదివాసీలు తరలిరావాలి



మాట్లాడుతున్న ఆదివాసీ నాయకులు

సిర్పూర్(యు), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమానికి ఆదివాసీలు తరలిరావాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కుమ్ర భీంరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో జెండా ఎగరవేసి మండల కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు,మాజీ ఎంపీపీలు తోడసం భాగ్యలక్ష్మి, ఆత్రం దౌలత్‌రావు, మాజీ సర్పంచులు ఆర్క నాగోరావు, ఆత్రం రాజేశ్వర్, ఆత్రం ఓంప్రకాష్, పెందోర్ అర్జున్, పెందోర్ నాగోరావు,మండల రాయ్‌సెంటర్ సార్మెడి ఆత్రం ఆనంద్‌రావు, మాజీ ఎంపీటీసీ ఆత్రం గోవింద్‌రావు, గ్రామ పటేల్ ఆత్రం ఆనంద్‌రావు పాల్గొన్నారు.

మార్కెట్‌లో రాఖీ కొనుగోళ్ల సందడి



బెజ్జూరులో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అన్నాచెల్లులు, అక్క తమ్ముడు ప్రేమానురా గాలకు ప్రతీకగా నిలిచే రాఖీ సందడి జిల్లాలో మొదలైంది. శనివారం రాఖీ పండగ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని మార్కెట్ ప్రాంతం కొనుగోలు దారులతో కిక్కిరిసి పోయింది. పట్టణం లోని వివేకానంద చౌక్, గాంధీచౌక్, అబేద్కర్ చౌక్ రద్దీగా ఉండే వివిధ ప్రాంతాలలో రాఖీల దుకాణాలు వెలిశాయి. వివిధ డిజైన్లతో రూ.10 నుంచి రూ.500 వరకు ధర కలిగిన రాఖీలు అందుబాటులో ఉన్నాయి. విభిన్న అకృతులతో డిజైన్ చేసి రాఖీలను విక్రయిస్తుండడంతో కొనుగోలు దారులు రాఖీలు కొనుగోలు చేస్తున్నారు. ఆసిఫాబాద్ పట్టణంతో పాటు చుట్టు పక్కల మండలాలైన వాంకిడి, కెరమెరి, తిర్యాణి, రెబ్బెన నుంచి ప్రజలు వచ్చి కొనుగోలు చేశారు. రాఖీ పండగ సందర్భంగా ప్రయాణికులతో బస్టాండు ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ యువజన సఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ కుమార్, షీ టీం ఇన్‌చార్జి స్వప్న, అధ్యాపక సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌లు పాల్గొని విద్యార్థులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): రాఖీ పండగ సందర్భంగా గ్రామాల్లో సందడి నెలకొంది. రాఖీలు కొనుగోలు చేసేందుకు మహిళలు, పెద్ద ఎత్తున దుకాణాలకు తరలి వచ్చారు. తమ అన్న తమ్ముళ్ల కోసం రాఖీలు కట్టేందుకు అక్క చెల్లులు వివిధ ప్రాంతాలకు బస్సుల్లో వెళ్లడంతో రద్దీగా మారాయి. ఒక రోజు ముందు నుంచే గ్రామీణ ప్రాంతాల నుంచి సోదరులకు రాఖీ కట్టేందుకు బస్సుల్లో వెళుతున్నారు. దీంతో ఆయా కూడలల్లో సందడి ఉంది.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): రాఖీ పండగ సందర్భంగా మండల కేంద్రంలో దుకాణాన్ని రంగు రంగులు, విభిన్న రాఖీలతో ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం వార సంతలో మహిళలు పెద్దఎత్తున దుకాణాలకు చేరుకుని రాఖీలు కొనుగోలు చేశారు. రాఖీ దుకాణాలతో పాటు మిఠాయిల దుకాణాలు కూడా కిటకిటలాడాయి.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): రాఖీ పండగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని రాఖీ దుకాణాలు వెలిశాయి. దీంతో రాఖీలు కొనుగోలు చే యడానికి శుక్రవారం పెద్ద సంఖ్యలో దుకాణల వద్దకు చేరుకున్నారు. దీంతో మార్కెట్‌లో సందడి నెలకొంది.



ఆసిఫాబాద్‌లో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

ఘనంగా వరలక్ష్మీ వ్రతం



ఆసిఫాబాద్‌లో సామూహిక వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా మహిళలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు, పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తుల దైవ సందర్శనతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చనలు, అమ్మవారి నామస్మరణలు, దీపకాంతులతో ప్రతీ గృహం కళకళలాడింది. మహిళలు, యువతులను ఇంటికి ఆహ్వానించి వాయినాలుగా ఇచ్చుకొని ఆశీస్సులు పొందారు. ఆలయాల్లో అమ్మవారలను పూలతో విశేషంగా అలంకరించారు. మహిళలు సామూహిక వ్రతాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఒకరికొకరు వాయినాలు అందజేశారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాతకు చీర సారె కార్యక్ర మాన్ని నిర్వహించారు. శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా పాఠశాలల్లో వరలక్ష్మి వ్రతాలను చేపట్టారు. స్థానిక శిశు మందిర్ పాఠశాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, నాగరాణి పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఇళ్లను ప్రత్యేకంగా అలరించుకొని లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

పాఠశాలల్లో రక్షాబంధన్



కస్తూర్బాగాంధీ పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్‌తో పాటు లింగాపూర్ మండలంలోని పాఠశాలల్లో శుక్రవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్‌లకు, బెటాలియన్ పోలీసులకు, బస్టాండులో డిపో మేనేజర్లకు, కండక్టర్లకు, ప్రయాణికులకు, కలెక్టరేట్‌లో సబ్ కలెక్టర్‌కు, మార్కెట్ ఏరియాలో విద్యార్థినులు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర్‌రావు ఉన్నారు.

లింగాపూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాల యంలో శుక్రవారం విద్యార్థులు రక్షబంధన్ నిర్వహించారు. విద్యార్థులకు సంస్కృతి, సంప్ర దాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

ఆరె సంఘంపై ఆరోపణలు చేయలేదు

సిర్పూర్(టి), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఆరెకులస్తులకు అవార్డు ఎందుకు ఇచ్చారని మా ఫిర్యాదులో ఎక్కడ పేర్కొనలేదని మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రం, మాజీ కోఆప్షన్ కీజర్‌హుస్సేన్, సెండె లాలాజీలు అన్నారు. ఆర్‌అండ్‌బీ అతిథిగా గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల అటవీ శాఖాధికారులు వన్యప్రాణుల సంరక్షణ అవార్డును ఎల్ములె కిశోర్‌కు ఏ ప్రతిపాదికపై ఇచ్చారని తాము వివరణ కోరాం తప్పా ఆరె కులస్తులకు ఎందుకిచ్చారని ఎక్కడా కూడా అడగలేదని తెలిపారు. సమావేశంలో నాయకులు ఇప్పతుస్సేన్, ప్రభాకర్, దేవాజీ, సాయి, జునేద్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భయం వీడి విజయంపై దృష్టి సారించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సుందిళ్ల రమేశ్

కౌటాల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు భయం వీడనాడి విజయంపై దృష్టి సారించాలని మోటివేష నల్ స్పీకర్ సుందిళ్ల రమేశ్ అన్నారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారీల ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భయాం వీడి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు విద్యాసంబం ధమైన విషయాల్లో ఒక దీర్ఘకాలిక లక్ష్యం పెట్టుకుని విజయం సాధిం చాలని, అలాగే సమయాన్ని నిర్దేశించుకుని మంచి అలవాట్లు, మంచి ఆలోచనలతో ముందుకు సాగుతూ భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటూ ముందు సాగాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమ శిక్షణతో మర్యాదగా ఆత్మగౌరవంతో జీవించే విధంగా విద్యార్థులు ప్రణాళికలు వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వో పవిత్ర, ఎంఈవో హనుమంతు, సెక్టోరల్ అధికారి ఆబిద్ అలీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వివాహిత ఆత్మహత్య



వాణి(ఫైల్)

కాసిపేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కుటుంబంలో నెలకొన్న ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక దేవాపూర్‌కు చెందిన వివాహిత గంగాధరి వాణి (44) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని దేవాపూర్ ఎస్‌ఐ గంగారాం తెలిపారు. కుటుంబ సభ్యులు, దేవాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రాచపల్లికి చెందిన చొప్పరి భూమయ్య కూతురు వాణికి దేవాపూర్ ప్రసన్నాంజనే యనగర్‌కు చెందిన గంగాధరి శంకర్‌తో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. టైలర్ వృత్తి చేసుకునే శంకర్ మద్యానికి బానిసై జులాయిగా తిరిగేవాడు. కుటుంబంలో ఆర్థిక అవసరాలు పెరిగిపోయి అప్పులు ఎక్కువయ్యాయి. అప్పుల బాధ తట్టుకోలేక ఈనెల 6న ఇంటిలో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి వాణి అకస్మారక స్థితిలోకి వెళ్లింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితులు విషమించడతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించి వైద్య సేవలందించారు. కానీ బాధిత మహిళ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వాణికి భర్త శంకర్, 11ఏళ్ల కొడుకు విజ్ఞతేజ్ ఉన్నారు. మృతురాలి తండ్రి చొప్పరి భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసుకున్నట్లు దేవాపూర్ ఎస్‌ఐ గంగారాం తెలిపారు.

మద్యం మత్తులో ఒకరు..

జన్నారం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన గాలి నగేశం(40) మద్యం మత్తులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ అనూష తెలిపిన వి వరాల మేరకు రోటిగూడ గ్రామానికి చెందిన మృతుడు నాగేశం గ్రామంలో వ్యవసాయ కూలీగా పని చేసేవాడు. ఇటీవల దుబాయికి ఉపాధి కోసం వెళ్లగా అక్కడ పని దొరక నందున ఇంటికి తిరిగివచ్చాడు. దీంతో అప్పుల పాలయ్యాడు. దీనికి తోడు కొంత భూమి ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసినప్పటికీ అనుకున్న రీతిలో వ్యవసాయం కూడ కలిసి రాకపోవడంతో మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 5న తాగిన మద్యం మత్తులో ఇంటిలో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా స్థానికులు గమనిం చి లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తర లించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృ తుడికి భార్య విజయ ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

యువకుడి మృతికి కారకులైన ఇద్దరికి రిమాండ్

నెన్నెల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): గంగారం గ్రామానికి చెందిన యువకుడి ఆత్మహత్యకు కారకులైన అతడి తల్లిని, ఆవడం గ్రామానికి చెందిన వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నెన్నెల ఎస్సై ప్రసాద్ తెలిపారు. తన తల్లి మరొకరితో సన్నిహితంగా ఉండటాన్ని జీర్ణించుకోలేక యువకుడు ఈ నెల 6న రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని జ్యుడిషియల్ రిమాండ్ కోసం బెల్లంపల్లి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచామని ఎస్సై వివరించారు.

పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

ఆసిఫాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): త్వరలో రానున్న గణేశ్ ఉత్సవాలు, మిలాద్‌ఉన్‌నబీ పండగల సందర్భంగా జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా తమ పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. స్థానికంగా శుక్రవారం ఆయన మాట్లాడారు. జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారాలు, ఇతరు మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రాం, వాట్సాప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బందులు కలిగే విధంగా, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా వీడియోలు, ఫొటోలు పోస్టులు చేసినా, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసినా చర్యలు ఉంటా యని తెలిపారు. దీనికి ఆ గ్రూపు అడ్మిన్‌ని బాధ్యుడిగా చేస్తూ ఫార్వర్డ్ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అలాంటి పోస్టులు ఎవరైనా పెడితే వెంటనే పోలీసు కంట్రోల్ రూమ్ నంబరు 8712670551 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

ఒక్క క్లిక్‌తో పాఠాలు ప్రత్యక్షం



విద్యార్థుల కోసం అమల్లోకి 'దీక్ష' యాప్

అందుబాటులోకి డిజిటల్ పాఠ్యాంశాలు

డౌన్‌లోడ్ ఇలా..

స్మార్ట్ ఫోన్‌లోని ప్లేస్టోర్ లేదా ఐఓ ఎస్‌లోకి వెళ్లి 'దీక్ష' ఫర్ స్కూల్ ఎడ్యు కేషన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌లోకి వెళ్లి లాం గ్వేజ్‌తో పాటు ఇతర అడిగిన వివరాల న్నీ నమోదు చేయాలి. ఆ తర్వాత లాగిన్ అవ్వాలి. ఈ యాప్‌ను ఉప యోగించి డిజిటల్ టెక్స్‌బుక్స్‌పై స్కాన్ చేస్తే డిజిటల్ పాఠం వస్తుంది. పాఠ్య పుస్తకం ప్రధాన పుటపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే స్మార్ట్ ఫోన్‌లో కోరుకున్న పాఠ్యాంశాన్ని పొందవచ్చు. నిపుణులైన ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను ఎన్నిసార్లు అయినా వినవచ్చు.

వాంకిడి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానం విద్యారంగంలోను కొత్త విప్లవం తీసుకువస్తుంది. పాఠశాలల్లో చెప్పే పాఠాలను అరచేతిలోని స్మార్ట్ ఫోన్‌లోనూ వినే అవ కాశం అందుబాటులోకి వచ్చింది. ఏదైనా కారణం చేత బడికి వెళ్లలేని పరిస్థితిలో కొందరు విద్యార్థులు పాఠాలను మిస్ అయినప్పుడు, అలాగే పాఠశాలలో చెప్పిన పాఠం అర్థం కానప్పుడు చింతించాల్సిన అవసరం లేదు. ఇలాంటి విద్యార్థుల కోసం 'దీక్ష' యాప్‌ను విద్యాశాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. స్మార్ట్ ఫోన్‌లో ఈ యాప్‌ను ఓపెన్ చేసి ఒక్క క్లిక్ చేస్తే మనకు కావాల్సిన పాఠాలను వినొచ్చు. ఈ యాప్‌లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు పుస్తకంలోని పాఠ్యాంశాలన్నీ అందుబాటులో ఉంటాయి. పుస్తకంలోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే పాఠ్యాంశానికి సంబంధించిన వీడియోను చూడొచ్చు.

పాఠశాలకు వెళ్లలేక పోతే..

ఏదైనా కారణం చేత పాఠశాలకు వెళ్లలేక ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు మిస్ అయ్యే విద్యార్థుల బాధలు అన్ని ఇన్నీ కావు. క్లాస్‌లకు వెళ్లలేక పోయినందున తోటి విద్యార్థులతో పోటీలో వెనుకబడి పోతామని ఆవేదన చెందుతుండడం పరిపాటి. అయితే ఇక మీదట ఇలాంటి బాధలు పడాల్సిన పనిలేదు. తోటి విద్యార్థులపై ఆధారపడాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. తమకు కావాల్సిన సబ్జెక్టులోని పాఠాలను ఎప్పు అంటే అప్పుడు నిపుణులైన ఉపాధ్యాయులు చెప్పే వీడియో క్లాసల ద్వారా వినవచ్చు.

ఇందుకోసం విద్యా శాఖ దీక్ష అనే యాప్‌ను విద్యార్థులకోసం అందుబాటులోకి తెచ్చింది. ఒకటి నుంచి పదవతరగతి వరకు పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలన్నీ యాప్‌లో పొందుపరి చింది. పలు భాషల్లో ఈ పాఠ్యాంశాలు వినే విధంగా దీన్ని రూపకల్పన చేశారు. పాఠ్యపుస్తకాల్లోని క్యూఆర్‌కో డ్‌ను స్కాన్ చేసి తమకు కావాల్సిన పాఠాలను ఈ దీక్ష యాప్ ద్వారా ఎన్నిసార్లు అయినా వినవచ్చు. విద్యార్థుల మానసిక స్థాయికి తగినట్లు దృశ్యరూ పకంగా బోధన సాగుతుంది. ఒక్క క్లిక్‌తో పాఠ్యాంశాలను విని ఆయా సబ్జెక్టుల్లో పూర్తి స్థాయిలో పట్టు సాధించవచ్చు. స్మార్ట్ ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అర్థం కాని పాఠ్యాంశాన్ని చదివే వెసులుబాటు కల్పించారు. ఏమైనా సందేహాలున్నా యాప్ ద్వారా వీటిని నివృత్తి చేసుకోవచ్చు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేనప్పుడు ఇంటి దగ్గర నుంచే ఈ పాఠాలన్నీ వినవచ్చు. తరగతి గదిలో తమ టీచర్ చెప్పిన పాఠం సరిగా అర్థం కాకున్నా ఇంటికి వెళ్లి దీక్ష యాప్ ద్వారా ఆ పాఠ్యాంశాన్ని ఒకటికి రెండుసార్లు విని పూర్తిగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు ఉభయ తారకంగా పనిచేసే విధంగా రూపొందించారు. ఇందులోని పాఠ్యాంశాలన్నీ సురక్షితులైన ఉపాధ్యాయులు సృజనాత్మకంగా బోధించారు. దీంతో ఇతర ఉపాధ్యాయులు కూడా వీటిని చూడడం ద్వారా మేలైన పద్ధతుల్లో బోధన చేయడానికి ఉపయోకరంగా ఉంటుంది.

యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రాజేష్, ఉపాధ్యాయుడు

విద్యాశాఖ అందుబాటులోకి తీసుకు వచ్చిన దీక్ష యాప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. పాఠశాలకు వెళ్ల లేని విద్యార్థులకు ఈ యాప్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. క్లాస్‌లో టీచర్ బోధించిన సబ్జెక్టును తిరిగి స్మార్ట్ ఫోన్‌లో ఈ యాప్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంది. అర్థం కాని సబ్జెక్టును ఎన్నిసార్లు అయినా విని అర్థం చేసు కోవడానికి ఈ యాప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది.

కళాశాల గోడదూకిన నలుగురి అరెస్టు

బెల్లంపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గురుకుల బాలికల కళాశాలలో గోడదూకిన నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తాళ్లగురిజాల ఎస్‌ఐ అన్నారు. తాళ్లగురిజాల పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఎస్‌ఐ మాటాడుతూ పట్టణంలోని గురుకుల బాలికల కళాశాలలో బుధవారం రాత్రి మద్యం మత్తులో నలుగురు వ్యక్తులు గోడ దూకారని ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. దర్యాప్తు చేపట్టగా కోనూరు కిరణ్, దుగుట సంజయ్, కొంజన కిరణ్, గొల్లపల్లి కిరణ్‌లు కలిసి బుధవారం రాత్రి మద్యం తాగారు. కోనూరు కిరణ్, దుగుట సంజయ్‌లు మద్యం మత్తులో కళాశాల గోడ దూకి లోపలకి వచ్చారు. మిగితా ఇద్దరు కళాశాల గోడపై నిలబడి విద్యార్థినులను అసభ్య పదజాలంతో దూషిస్తూ దురుసుగా ప్రవర్తించారు. కళాశాలలో విధులు నిర్వహిస్తున్న వాచ్‌మెన్ వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా గోడదూకి పారి పోయారు. ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు శుక్రవారం నలుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేశామని తెలిపారు.

నాటు సారా స్వాధీనం

దహెగాం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పీకలగుండం గ్రామంలో శుక్రవా రం వాహనాల తనిఖీల్లో భాగంగా కల్వడ గ్రామానికి చెందిన అజ్మీర రాములు, సురేష్ ఆటోలో 20 లీటర్ల నాటు సారా తర లిస్తూ పట్టుబడగా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్సై లోభానంద్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి కసరత్తు

● అర్జీలపై ఇప్పటికే నోటీసులు జారీ ● క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న రెవెన్యూ యంత్రాంగం



రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే(ఫైల్)

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అధికారులు భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి కసరత్తు చేస్తున్నారు. భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి తెచ్చింది. సదస్సులు నిర్వహించి రైతుల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిశీలనపై అధికారులు దృష్టి సారించారు. అయితే ఈనెల 15లోగా పరిష్కారం అసాధ్యమని వారు చెబుతున్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద తొ లిసారి పెంచికల్‌పేట మండలంలోని 19 రెవెన్యూ గ్రామాల్లో భూభారతి సర్వే నిర్వహించి గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఇందులో 399 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అనం తరం జూన్ 3 నుంచి 20 వరకు మిగతా 14 మండలాల్లోని 415 రెవెన్యూ గ్రామాల్లో 3,955తో కలిపి మొత్తం 4,354 భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. అందులో 4,315 దరఖాస్తులను ఇంటర్నెట్‌లో నమోదు చేశారు. 2,408 మందికి నోటీసులు పంపించారు. అటవీ, రెవెన్యూ సరిహద్దు సమస్యలు, అసైన్డ్, సాదాబైనామా, గతంలో తిరస్కరించినవి కూడా మళ్లీ దరఖాస్తులు అందజేయాలని ప్రభుత్వం సూచించింది. ఇలా సుమారు 1,800 వరకు ఉండే అవకాశం ఉంది.

ఆన్‌లైన్ ప్రక్రియ..

ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లో రైతులకు అధికారులు నోటీ సులు జారీ చేస్తున్నారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, మ్యుటేషన్లు, వివరాల సవరణ, విస్తీర్ణంలో మార్పులు, పట్టాభూమి ఉండి నిషేధిత జాబితాలో చేరిన వాటిపై ప్రస్తుతం దష్టి పెట్టారు. ఆర్‌ఐ, డిప్యూటీ తహసీల్దార్, ఇతర సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి భూములు పరిశీలించి రైతుల అభిప్రాయాలు తీసుకుంటున్నారు. తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలో పరిష్కారం కాకుంటే కలెక్టర్ లాగిన్‌కు నివేదిస్తున్నారు. కాగా జిల్లాలో 33 మంది జీపీవో, 100 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు పరీక్షలు రాశారు. ఇందులో 80 మంది సర్వేయర్లకు జిల్లాలోని ఆయా మండ లాల్లో పోస్టింగు ఇచ్చారు. జీపీవోలను నియమించాల్సి ఉంది. వీరి నియామకాలు త్వరగా చేపడితే దరఖాస్తుల పరిష్కారం వేగవంతమయ్యే అవకాశం ఉంది.

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాం..

దరఖాస్తులు చేసుకున్న రైతుల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాం. ఆన్‌లైన్ పూర్తయిన గ్రామాల్లో ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. మొదట వివాదాలు లేని సమస్యలపై దృష్టి సారించి పరిష్కరిస్తాం.

- రియాజ్ అలీ, తహసీల్దార్, ఆసిఫాబాద్

చికిత్స పొందుతూ యువకుడి మృతి

దహెగాం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలం పంబాపూర్‌కు చెందిన కంబాల మహేష్ (22) అనే యువకుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై విక్రం తెలిపిన వివరాల ప్రకారం.. మహేష్ ఈ నెల 2న పాము కాటుకు గురయ్యాడు. కుటుంబీకులు మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందాడు. మహేష్ పెద్దనాన్న పోశన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అనుమతులు లేకుండా నిర్వహిస్తే చర్యలు



ల్యాబ్‌ను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో సీతారాం

సిర్పూర్(టి), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా ల్యాబ్‌లు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో సీతారాం అన్నారు. మండల కేంద్రంలోని లైసెన్స్ గల రక్త పరీక్షా కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని వారు ల్యాబ్‌లు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిచారు. ఆర్‌ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స చేయాలని సూచించారు.

సీఐకి సన్మానం

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఇటీవల ఆసిఫాబాద్ సీఐగా బాధ్యతలు చేపట్టిన బాలాజీ వరప్రసాద్‌ను శుక్రవారం వన్‌నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు సన్మానించారు. ఆయన వెంట న్యాయవాది దీపక్‌రావు, నాయకుడు ప్రసాద్‌గౌడ్ ఉన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): బిహార్‌లో అక్రమంగా తొలగించిన ఓటర్లను తిరిగి చేర్చాలని సీపీఎం నాయకులు దినకర్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బిహార్‌లో 63 లక్షల ఓటర్లను తొలగించారని ఆరోపించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్, అశోక్, మాలాశ్రీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

రామారావు మహారాజ్‌కు భారతరత్న ప్రకటించాలి

కెరమెరి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): లంబాడాల ఆరాధ్యదైవం రామారావు మహారాజ్‌కు ప్రభుత్వం భారరత్న అవార్డు ప్రకటించాలని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు రూప్‌లాల్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాటాడారు. లంబాడాల ఆధ్యాత్మిక గురువు రామారావు మహారాజ్‌కు భారత రత్న అవా ర్డు ప్రకటించాలన్నారు. అలాగే దీక్ష భూమి కొత్తపల్లిని ఆధ్మాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. కొత్తపల్లిలో లంబాడాల మ్యూజియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తీజ్ పండగను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని చెప్పారు. తీజ్ పండగ రోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. నార్నూర్ మండలం కొత్తపల్లిలో గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు ధన్‌రాజ్, అంబాజీ, వెంకటి, ధన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

కార్మిక సంఘాల బాయిబాట

మందమర్రిటౌన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ప్రధాన కార్మిక సంఘాలన్నీ బాయిబాట పట్టాయి. దీనికి కార్మికులకు సంబంధించిన పలు డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాయి. బెల్లంపల్లి రీజియన్‌లోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలతో పాటు గత వారం రోజులుగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రతిపక్ష యూనియన్ ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్‌లతో పాటు టీబీజీకేఎస్‌లు గనుల డిపార్ట్‌మెంట్ల వద్దకు వెళ్లి కార్మికులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి మెరుగైన లాభాల వాటా ఇప్పిస్తామని, 35శాతం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సొంతింటి పథకం కల కూడా అమలు చేసే విధంగా కృషి చేస్తామని చెబుతున్నారు. పెర్క్స్ ఇన్‌కంటాక్స్ యాజమాన్యం చెల్లించేలా ఒత్తిడి తెస్తామని అంటున్నారు. మందమర్రి ఏరియాలో పాతగనులు మూతపడడంతో ఏరియా భవిష్యత్‌పై అంధకారం అలుముకుంది. ఏరియాలో నూతన గనులు కూడా తీసుకొస్తామని చెబుతున్నారు.



బాయిబాటలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు



సింగరేణిలో ఉద్యోగ అవకాశం కల్పించాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : సింగరేణిలో తమకు ఉద్యోగ అవకాశం కల్పించాలని మారుపేర్ల బాధితులు డిమాండ్ చేశారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. గత కొన్నేళ్లుగా మారుపేర్లను సవరించి, ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతున్నా ఇంత వరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు మారుపేర్లను సవరించి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు స్పందన రాలేదన్నారు. ఇకనైనా ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో దబ్బెట అంజయ్య, జి రాజయ్య, సి సంకీర్త్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు సింగరేణి చేయూత

మందమర్రిటౌన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): క్రీడలకు సింగరేణి యాజమాన్యం చేయూత నిస్తుందని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. మందమర్రిలో ఈ నెల 31న నిర్వహిం చనున్న తెలంగాణరాష్ట్ర ఓపెన్ టూ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్‌షిప్ పోస్టర్లను శుక్రవారం జీఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా ఉల్లాసంగా ఉంటారని , క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. సింగరేణి కార్మికులు క్రీడల్లో అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. క్రీడాకా రులకు సింగరేణి సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌యూటీసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, నాయకులు మిట్ట సూర్యనారాయణ, జిల్లా కుంగ్‌ఫూ అసోసియషన్ అధ్యక్షుడు హరికృష్ణ, కార్యదర్శి రవి, రామ్మోహన్, సరీష్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల హక్కుల సాధనే లక్ష్యం

మందమర్రిటౌన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధనే లక్ష్యమని సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు జె శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, నలువాల సమ్మయ్య అన్నారు. స్థానికంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ సింగరేణిలో అధిక శాతం బీసీ ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా బీసీలు అధికంగా ఉన్నప్పటికీ పాలనలో మాత్రం భాగస్వామ్యం లేకుండా పోతుందని చెప్పారు. సింగరేణిబీసీ ఉద్యోగులంతా రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆయా పార్టీలు టిక్కెట్ ఇస్తే వారి గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు బీరం రాజయ్య, సతీష్, క్రిష్ణస్వామి, జె. శ్రీనివాస్, శ్రీధర్‌రావు, కనకయ్య, శ్రావణ్,జహీర్, ఆవుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియ న్(సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఆర్‌కే న్యూటెక్ గనిలో శుక్రవారం నాయకులు మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ, గతేడాది సాధించిన లాభాలపై ఇంతవరకు ప్రకటన చేయకపోవడం సరికాదన్నారు. ఈ విషయంలో యాజమాన్యం వెంటనే స్పందించి లాభాలపై ప్రకటన చేయడంతో పాటు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులకు తగిన న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేవారు. కార్యక్ర మంలో బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, జోర్క వెంకటేష్, పిట్ కార్యదర్శి పెరుక సదానందం, నాయకులు మచ్చకుర్తి రమేష్, ప్రతాప్, తెల్లం పుల్లారావు, రాజయ్య, లింగమూర్తి, అభిలాష్, తిరుపతి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బెల్లంపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి ఐక్యగని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశా రు. మందమర్రి ఏరియా జీఎం దేవేందర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్, రమేష్, రాహుల్, సతీష్, ఆకాశ్ పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

వే బ్రిడ్జ్ క్లర్కులకు అలవెన్సులు చెల్లించాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఇతర క్లర్కుల మాదిరిగానే వే బ్రిడ్జిల వద్ద, రైల్వే కరస్పాండెన్స్‌గా పనిచేస్తున్న క్లర్కులకు అలవెన్సులు చెల్లించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీరాంపూర్ ఓసీపీని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం పీవో, మేనేజర్లకు వినతిపత్రాలు అందించి మాట్లాడారు. క్లరికల్ సిబ్బంది వాహనాల పార్కింగ్ కోసం ప్రాజెక్ట్ ఆఫీసు పరిధిలో పార్కింగ్ షెడ్లు నిర్మించాలన్నారు. ఓపెన్‌కాస్ట్ గనిలో అంకితభావంతో పనిచేస్తున్న క్లరికల్ సిబ్బందిని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి, రాబోయే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలతో సన్మానించాలన్నారు. పనికి తగిన కంప్యూటర్లు, ప్రింటర్లు అందుబాటులో ఉంచాలని, ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, పిట్ కార్యదర్శి కట్ల రమేష్, క్లరికల్ సిబ్బంది బానేష్, శివశంకర్, సంజయ్, జయబాబు, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల కోసం పోరాటాలు

మందమర్రిటౌన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీల హక్కులు పోరాటాలతోనే సాధ్యమని, ప్రభుత్వాలు మారినా ఆదివాసీల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్, గంట సత్యం, బైరినేని సత్యంలు పేర్కొన్నారు. శుక్రవారం మందమర్రిలో ఆదివాసీ నాయకుడు మద్ది రాంచందర్ విగ్రహం వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అడవిలోని సంపదను దోచుకునేందుకు ప్రభుత్వాలు ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నా ఆదివాసీల జీవితాల్లో వెలుగులు రావడం లేదన్నారు. ఈ నెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఛలో కలెక్టరేట్ కార్యక్రమం తలపెట్టామని, ఆదివాసీలందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఛలో కలెక్టరేట్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లౌడం రాజ్‌కుమార్, అరుణ్‌కుమార్, భీమ్‌సేన్, పృధ్విరాజ్, అరుణ్, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఏసీపీ

బెల్లంపల్లి, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పరిమితికి మించి పాఠశాల విద్యార్థులను, ప్రయాణికులను తీసుకెళ్తే చర్యలు తప్పవని ఏసీపీ రవి కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఆటో స్టాండ్ వద్ద రహదారి నిబంధనలపై అవగాహన కల్పించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లందరూ రహదారి నిబంధనలు పాటించాలన్నారు. కొందరు ఆటో డ్రైవర్లు పరిమితికి మించి అతివేగంతో వెళ్తున్నారని దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాలల వద్ద ప్రదాన రహదారులపై తనిఖీలు చేపడుతామని పేర్కొన్నారు. ఎవరైన నిబంధనలను అతిక్రమించి పట్టుబడితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో శ్రీనివాస్, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నిర్మించిన భవనం సీజ్

మంచిర్యాల, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గ్రీన్ సిటీలో అనుమతులు సక్రమంగా లేని భవనాన్ని టాస్క్‌ఫోర్స్ అధికారుల బృందం శుక్రవారం సీజ్ చేసింది. మంచిర్యాల కు చెందిన చంద్రమోహన్‌గౌడ్, కుమారస్వామి అనే వ్యక్తుల ఇంటి నిర్మాణం కోసం అనుమతులు తీసుకుని వారు ఇరువులు కలిసి ఫంక్షన్ హాల్ నిర్మించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ అనుమతులను తీసుకున్నట్లు గుర్తించిన టౌన్ ప్లానింగ్ అధికారులు టాస్క్ ఫోర్స్ బృందం తో కలిసి ఆ భవనాన్ని శుక్రవారం సీజ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ టాస్క్ ఫోర్స్ బృందం భవనాన్ని సీజ్ చేసినట్లు టీపీఎస్ శ్యాంసుందర్ తెలిపారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

మందమర్రిరూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెరిగి చెట్లుగా మారితే వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. ప్రభుత్వం తరిగిపోతున్న అటవీ సంపదను పెంచాలని వన మహోత్సవం నిర్వహిస్తుందని, ఇందులో అందరు భాగస్వాములై మొక్కలు నాటి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో కిషన్, ఎంపీడీవో రాజేశ్వర్, ఏపీఎం రజియా సుల్తానా, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, సీసీలు చారి, వీవోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఆత్మీయతకు అనుబంధానికి ప్రతీక

నేడు రక్షాబంధన్..

మార్కెట్లో ఉపందుకున్న రాఖీల విక్రయాలు

బస్టాండ్‌లలో పెరిగిన రద్దీ

నస్పూర్/దండేపల్లి/వాంకిడి/కౌటాల ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసంలో మహిళలు కుటుం బ సభ్యులతో అనురాగాలను పంచుతూ ఆప్యాయతల మధ్య ఘనంగా జరుపుకునేది రాఖీ పండగ. అన్నా చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల మధ్య ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్. కుటుంబం సభ్యుల్లో అనురాగాలు, ఆత్మీయత ను పెంపొందించే సోదర సోదరీల పవిత్ర బంధానికి సూచికగా నిలుస్తుంది. అన్నా చెల్లెళ్ల, అక్కతమ్ముళ్ల మధ్య ప్రేమాప్యాయ తలను ఒకరి నొకరు ఎంతో సంబరంగా నిర్వహించేది రాఖీ పండగ.. జిల్లా వ్యాప్తంగా శనివారం రాఖీ పండగ జరుపుకునేందుకు అంతా సిద్ధం అయ్యారు.



ప్రేమకు గుర్తుగా ...

హిందువులు జరుపుకునే పండుగల్లో రాఖీ పండుగ ఒకటి. ఈ పండుగ సోదర, సోదరీ మణులకు మధ్య ప్రేమకు గుర్తుగా పేరుగాంచింది. రాఖీ కట్టిన తన సోదరికి సోదరుడు తన జీవితాంతం అండగా ఉంటానని మాట ఇస్తాడు. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుడి మణికట్టుపై రాఖీ కట్టి స్వీటు తినిపించి హారతి నిస్తారు.



మార్కెట్‌లో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

సోదరుడికి దీర్ఘాయుష్షు, ఆనందం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తా రు. ఇందుకు బదులుగా తన సోదరిని ఎల్లప్పుడు రక్షి స్తానని సోదరుడు హామీ ఇస్తారు. తనకు రాఖీ కట్టిన సోదరికి ఏదైనా చిరు కానుక బహుమతిగా ఇచ్చి జీవితాంతం కాపాడ తానని హామీ ఇచ్చినట్లుగా భావిస్తారు. ఈ పండుగ ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు.

మార్కెట్లో జోరందుకున్న అమ్మకాలు

మంచిర్యాలక్రైం: మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ఏరియాలో రక్షాబంధన్ సందర్భంగా కోలాహలంగా మారింది. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా మార్కెట్లో ఇప్పటికే మహిళల సందడి నెలకొంది. మార్కెట్లోనూ వివిధ రకాల రాఖీలు అందుబాటులో ఉన్నాయి. చిన్న పిల్లలకు సైతం ఆకట్టుకునే విధంగా రాఖీలు అమ్మకానికి పెట్టారు. పది రూపాయల నుంచి మొదలు కొని వెయ్యి రూపాయలు ధర పలికేవి కూడా ఉన్నాయి.

వీటితో పాటు వెండి, బంగారు పూతలతో ఉన్న రాఖీలు ఆయా డిజైన్‌లలో లభిస్తున్నా యి. ఇక స్వీట్ షాపుల్లోనూ రద్దీ పెరిగింది. సోదరులకు రాఖీ కట్టి అనంతరం నోరు తీపి చేయడం ఆనవాయితీ. దీంతో స్వీట్ దుకాణాల్లో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కిలో స్వీటు రూ. 250 నుంచి రూ. 1000 వరకు లభిస్తున్నాయి. వివిధ రకాల స్వీట్లు మార్కెట్‌లోని స్వీటు హౌజ్‌లలో సిద్ధం చేశారు.

పుట్టింటికి చేరుకున్న ఆడపడుచులు

ఆడపడుచులు ఈ ఏడాది రాఖీ పర్వదినాన్ని సుఖః సంతోషాలతో జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. శని వారం రాఖీ పండుగ కావడంతో వివిధ ప్రాంతాల్లో ఉన్న సోదరిమణులు రాఖీలు, స్వీట్లతో పుట్టింటికి చేరుకు నేందుకు తరలివస్తున్నారు. రక్షాబంధన్‌ను రాఖీ పౌర్ణమి, శ్రావణ పౌర్ణమి, జంజాల పౌర్ణమి కూడా అంటారు. 9న పౌర్ణమి తిథి కావడంతో పంచాంగం ప్రకారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాఖీ పండుగను జరుపుకోవచ్చని వేద పండితులు చెబుతున్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

మందమర్రిటౌన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పలు ఆలయాలతో పాటు నివాసాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నోములను వైభవంగా నోచుకున్నారు. వరలక్ష్మీ చిత్రపటాల వద్ద పూజలు నిర్వహించారు. మహిళలకు వాయినాలు అందజేశారు. స్థానిక జాతీయ రహదారి బురదగూడెం సమీపంలోని త్రిశక్తి అష్టలక్ష్మీ సామాజిక దేవాలయంలో మహిళలు వరలక్ష్మీ నోములు నోచుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు సతీష్‌భవానీ వరలక్ష్మీ వ్రతం ప్రాముఖ్యతను వివరించారు.

మందమర్రిరూరల్ : మండలంలోని మహిళలు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. మహిళలను ఇంటికి పిలిచి వాయినాలు అందజేశారు.

భీమారం: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఆలయాలకు వెళ్లి అర్చనలు చేయించారు. మహిళలు ఇండ్లలో వరలక్ష్మీకి పూజలు చేసి మహిళలకు వాయినాలు ఇచ్చారు.



మందమర్రిలోని ఆలయంలో వరలక్ష్మీ వ్రతం నోచుకుంటున్న మహిళలు



దండేపల్లిలో పూజల్లో ఆర్యవైశ్య మహిళలు

దండేపల్లి : మండలంలోని పలు దేవాలయం, గ్రామాల్లోని మహిళ ఇళ్లలో వరలక్ష్మీ వ్రతం వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లలో సామూహిక వరలక్ష్మి పూజలు నిర్వహించారు.

నస్పూర్ : సిరులు కురిపించే లక్ష్మీదేవికి నస్పూర్ పట్టణంలో ఘనంగా మహిళలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. లక్ష్మీదేవి చిత్ర పటాలను అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు చేశారు. ఇళ్లల్లో పూజలు చేసిన భక్తులు తోటి మహిళలను పిలిచి వాయినం ఇచ్చి ఆశీస్సులను తీసుకున్నారు.

మంచిర్యాలక్రైం: పట్టణం శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా వరలక్ష్మీ వ్రత వేడుకలతో పాటు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్, ఏజీఎం అరవిందొరెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ రవికుమాంర్, ఏవో విలాస్, పీఈటీ రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాయకులే గుత్తేదారులై దోచుకుంటున్నారు

నెన్నెల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే గుత్తేదారుల అవతారమెత్తి ప్రజాధనం దోచుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ ఆరోపించారు. కొత్తూరు పాఠశాలకు రూ. 27 లక్షలతో నిర్మిస్తున్న ప్రహరి నిర్మాణం పనులను మండల పార్టీ అధ్యక్షుడు అంగిళి శేఖర్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక నాయకుడికి నిబంధనలకు విరుద్ధంగా నామినేటెడ్ పద్ధతిన పనులు అప్పగించారని అన్నారు. అతను తన ఇష్టారీతిన పనులు చేస్తున్నాడన్నారు. ఎమ్మెల్యే వినోద్ తన అనుచరులకు దోచిపెట్టడానికి నాసిరకం పనులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నాయకులు అజ్మీర శ్రీనివాస్, శైలెందర్‌సింగ్, కూనారపు రాజన్న, సాగర్, రత్నం అరుణ్, పెరుగు వెంకటేష్, తిరుపతి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జైపూర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 6న రామకృష్ణపూర్ ఠాగూర్‌స్టేడియంలో జిల్లా అట్య, పాట్య అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో జైపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ కోల నాగేశ్వర్‌రావు శుక్రవారం పేర్కొన్నారు. సాయి సహజ్, విహాన్ రిదిస్, అంజిత్‌లు రాష్ట్ర పోటీలకు ఎంపియ్యారన్నారు. వీరు ఈ నెల 10న హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్‌లో మన జిల్లా తరుపున పాల్గొంటారని తెలిపారు.

వెలిసిన విగ్రహానికి పూజలు

జైపూర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : బెజ్జాల గ్రామంలోని గోదావరి నదిలో శుక్రవారం స్వయంభుగా వెలిసిన రాజరాజేశ్వర స్వామిని గ్రామ ప్రజలు, భక్తులు విగ్రహాన్ని వెలికి తీసి గంగాజలం, పంచామృతాలతో అభిషేకం చేసి ప్రతిష్ఠించారు.

ఎస్‌డీఆర్‌ఎఫ్ టీం రెస్క్యూ సాధన

హాజీపూర్, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): గుడిపేట 13వ బెటాలియన్ ఎస్‌డీఆర్‌ఎఫ్ రెస్క్యూటీంకు చెందిన సిబ్బంది జిల్లా కేంద్రంలోని తిలక్‌నగర్ చెరువులో రెస్క్యూ సాధనలో పాల్గొన్నారు. బెటాలియన్ కమాండెంట్ పి. వెంకటరాములు ఆధ్వర్యంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ టీం ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలను కాపాడే అధునాతన పరికరాలతో సాధన చేశారు. జిల్లా ఫైర్ అధికారి భగవాన్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ అశోక్ పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

కాసిపేట, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాపూర్ యాప ప్రధాన రహదారి వెంట చెత్తకుప్పలు పేరుకపోయి దుర్గంధం వెదజల్లుతోంది. అయినా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన పంచాయతీ సిబ్బంది స్పందించి చెత్తచెదారాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు

భీమిని, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ పనరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేస్తామని మంచిర్యాల ఎస్ఈ ఉత్తమ్‌కుమార్ అన్నారు. మండలంలోని చిన్న తిమ్మాపూర్ గ్రామంలో గురువారం గాలి వాన బీభత్సానికి విద్యుత్ స్తంభాలు కిందపడటంతో స్పందించి విద్యుత్ అధికారులు హుటాహుటిన శుక్రవారం గ్రామానికి చేరుకొని స్తంభాలు ఏర్పాటు చేశారు.

గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లను, స్తంభాలను ఆయన పరిశీలించారు. వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలని కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ఎలక్ట్రీషియన్ సోంశెట్టి రవి సహాయంతో 24 గంటల్లో పడిపోయిన కరెంటు స్తంభాలను పునరుద్ధించి విద్యుత్ సరఫరా చేశారు. స్పందించిన విద్యుత్ అధికారులకు గ్రామ మాజీ సర్పంచు ఇందూరి భూమన్న, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డీఈ రాజనర్సు, ఏడీఈ రవికుమార్, ఏఈ రాజనర్సు సిబ్బంది తదితరులు ఉన్నారు.



చిన్న తిమ్మాపూర్‌లో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న అధికారులు

ఎడ్ల బండి బోల్తా పడి ఒకరి మృతి

కోటపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పిన్నారం గ్రామానికి చెందిన తనుగుల మల్లయ్య (45) అనే వ్యవసాయ కూలీ ఎద్దుల బండి బోల్తా పడి శుక్రవారం మృతిచెందాడు. మృతుడి భార్య తనుగుల కవిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ప్రతి రోజులాగే మల్లయ్య గ్రామ శివారులోని పత్తి పొలానికి తన ఎద్దులబండిపై వెళ్తుండగా మార్గమధ్యంలో అకస్మాత్తుగా ఎద్దులు భయపడి బండి బోల్తా పడింది. దీంతో మల్లయ్య హఠాత్తుగా కింద పడి పోగా ఇంతలో ఎద్దులబండి చక్రం అతని ఛాతిపై నుంచి దూసుకువెళ్లింది. దీంతో మల్లయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లగా వెంటనే అతన్ని 108 అంబులెన్స్‌లో చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మల్లయ్య అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ పేర్కొన్నారు.

అదను దాటుతోంది..

(5వ పేజీ తరువాయి)

వానాకాలంలో భారి వర్షాలు లేక పోవడంతో జలాశయాలు వెలవెలబోతున్నాయి. ప్రతి సీజన్‌లో ఈ సమయానికి చెరువులు నిండి మత్తళ్ల దూ కేవి. కాలువల నిండా నీళ్ల పారేవి. కాని ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కొన్ని చెరువుల్లో తూములకే నీరందని దుస్థితి ఉంది. ఇతర పంటల్లా కాకుండా వరిలో నారు పోసిన నాటి నుంచి గింజకట్టి గట్టిపడే వరకు ప్రతి నిత్యం నీటి తడులు అవసరం అవుతాయి. ప్రస్తుతం జలాశయాల్లోని నీటి నిల్వలు ఆఖరు వరకు నిరందించే పరిస్థితిలో లేవు. దీంతో చెరువులు, ప్రాజెక్టుల ఆయకట్టు రైతులే వరి సాగుపై సందిగ్ధంలో ఉండగా, ఆకసాయి రైతులు పూర్తిగా ఆశలు వదులు కున్నారు.

ప్రత్యామ్నాయం వైపు..

ధైర్యం చేసి వరినాట్లు వేద్దామన్నా రైతులను ఖర్చులు భయపెడుతున్నాయి. నాటేసినాక సాగు నీరం దకపోతే పెట్టుబడులు మునుగుతామని వెనుకడుగు వేస్తున్నారు. ట్రాక్టర్‌తో దమ్ము కొట్టేందుకు ఎకరానికి రూ. 6 వేల నుంచి 7 వేల వరకు వసూలు చేస్తున్నారు. నాటు వేసే కూలీలు రూ. 5 వేలు తీసుకుంటున్నారు. దుక్కిలో వేసే డీఏపీ, సూపర్ లాంటి ఎరువులు, ఇతర కూలీలకు మరో రూ. 3వేల వరకు వ్యయం అవుతోంది. ఇవన్ని ఖర్చులు పెట్టి నాట్లు వేస్తే పంట పండటం దేవుడెరుగు పెట్టుబడి నష్టపోతామని రైతులంటున్నారు. మరో వారం పది రోజులు వేచిచూసి ప్రత్యమ్నాయంగా ఆరుతడి పంటలు వేసుకోవడం మంచిదనే ఆలోచనలు రైతులున్నారు.



ఎస్టీపీపీ ఉద్యోగుల పిల్లల కోసమే.. సీబీఎస్ఈ పాఠశాల ఏర్పాటు

జైపూర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీపీపీలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల పిల్లల విద్య కోసమే పవర్ ప్లాంట్‌లో సీబీఎస్ఈ పాఠశాల ఏర్పాటుకు సింగరేణి కృషి చేస్తుందని సింగరేణి సెక్రటరీ (ఎడ్యుకేషన్) ఏజేఎం మురళీధర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్టీపీపీలో పర్యటించి పాఠశాల నిర్మించే ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. వచ్చే విద్యాసంవత్సరం తాత్కాలిక భవనంలో పాఠశాలను ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్‌లో పాఠశాల ఏర్పాటుకు డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు ఎంతో సహకారం అందించారన్నారు. ప్లాంట్‌కు మొట్టమొదటిసారిగా వచ్చిన సెక్రటరిని ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి, జీఎం శ్రీనివాసులు శాలువాలతో సన్మానించి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు అజాజుల్లాఖాన్, కిరణ్‌బాబు, వెంకటయ్య, ఠాకూర్ మోహన్‌సింగ్, సత్యనారాయణరెడ్డి, సదాశివ పాల్గొన్నారు.

పత్తిని రసం చీల్చే పురుగులు ఎక్కువగా ఆశిస్తాయి

కాసిపేట, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): ఇప్పుడున్నవాతావరణ పరిస్థితిలో పత్తిని రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఆశిస్తాయని మండల వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్ అన్నారు. మండలంలోని కోమటిచేనులో పత్తి రైతులకు మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ అవగాహన కల్పించారు. పత్తి పంట ఇప్పుడు సాకియోత్పత్తి దశలో ఉంది. ప్రస్తుతం తేమతో కూడిన వేడి వాతావరణం ఉండడం వల్ల పత్తిపంటలో రసం పీల్చే పురుగుల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. వీటి నివారణకు ఎస్‌పేట్ రెండు గ్రాముల లేదా అమిడాక్లోపీడ్ నాలుగు మిల్లీలీటర్లను ఎకరాకు స్ప్రే చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్న కారణంగా పత్తిలో కాండం కుల్లు తెగులు సోకే అవకాశం ఉందన్నారు. రైతులు ప్రాథమిక దశలోనే నివారణ చర్యలు చేపడితే పత్తి ఏపుగా పెరుగుతుందన్నారు. ఏవో శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని అభ్యాస పాఠశాలలో శుక్రవారం ముందస్తు రాఖీ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 70 అడుగుల రాఖీని ప్రదర్శించి అందర్ని ఆకట్టు కున్నారు. ప్రధానోపాధ్యాయురాలు, జాతీయ ఉత్తమ విద్యావేత్త అవార్డు గ్రహీత సాన సుధతి మా ట్లాడారు. అనంతరం ఒకరికి ఒకరు రాఖీ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల కరెస్పాండెంట్ సాన గిరిష్ కుమార్, వెంకటేశ్వర్‌రా వు, ఉపాధ్యాయులు రోహిణిదేవి, మాధురి, మనో హర్, మాధవి లత, సమత పాల్గొన్నారు.

హాజీపూర్: పోలీసు స్టేషన్‌లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్టేషన్‌లో ఉన్న పోలీసులకు మహిళా పోలీసులు రాఖీలు కట్టి స్వీట్లు అందించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ స్వరూప రాజు, ఏఎస్ఐ చాంద్ పాషా పాల్గొన్నారు.



70అడుగుల పొడవు రాఖీని ప్రదర్శిస్తున్న అభ్యాస పాఠశాల విద్యార్థులు

చెన్నూరు : చెన్నూరులోని ఈజీఎస్ కార్యాలయంలో ఏపీవో గంగా భవానీ సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

నస్పూర్ : నస్పూర్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం రాఖీ సంబరాలను నిర్వహించారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారా మరాజు నగర్‌లోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో రాఖీ సంబరాలు నిర్వహించారు. ఎస్ ఆర్ఆర్ హైస్కూల్ ప్రిన్సిపల్ రేగళ్ల ఉపేందర్, ఉపాధ్యాయులు సత్యానారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని పలు విద్యాసం స్థల్లో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూర్ : తాండూర్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్‌ను ఘనంగా నిర్వహించారు. మహిళా పోలీసులు సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



నస్పూర్ ఎస్ఆర్ఆర్ స్కూల్‌లో రాఖీ కడుతున్న టీచర్లు



పోలీసులకు రాఖీ కడుతున్న మహిళా పోలీసులు



నారుమడి ఎండిపోతోంది..

కుమ్మరివాగు ప్రాజెక్టు ఎడమ కాలువ ఆయకట్టులో నాకు మూడు ఎకరాల పొలం ఉంది. ప్రాజెక్టు తూ ముకే నీరు అందడం లేదు. కాలువలో నీటి బొట్టు రా వడం లేదు. నారు మడి తయారు చేసుకొని 40రోజులు అవుతోంది. వర్షాలు లేక నారంతా ఎర్రబారి ఎండి పోతోంది. సాగునీరు ఉంటే నాట్లు పూర్తి చేసు కునే వాల్లం. ఇప్పటికి పొలం పచ్చబడేది. కలుపు తీసే వాల్లం. వాతావరణ పరిస్థితి చూస్తే ఈ ఏడు వరి నాట్లు వేసే పరిస్థితి లేదు.

- ఓరగంటి బాపు, నెన్నెల




ఎన్నడు లేని విధంగా తీవ్ర వర్షాభావం...

పదేళ్ల కాలంగా ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థి తులు ఎదురవుతున్నాయి. ఇప్పటి కీ చెరువులు కుంటలు నిండలేదు. నారు పోసుకొని నాటు వేసేందుకు సిద్ధంగా ఉండగా వర్షాలులేక పొలం మడులలో నీరు నిలవడం లేదు.

- ముత్యాల శంకరయ్య, రైతు హాజీపూర్ మండలం నంనూరు గ్రామం

అదను దాటుతోంది..



నీళ్లు లేక వెలవెలబోతున్న కుమ్మరివాగు చెరువు

ఎండిపోతున్న వరి నారుమడి

- ముదురుతున్న నారుమడులు
- వర్షాభావంతో వరినాట్లకు వెనుకడుగు
- సాగు లక్ష్యం 1.60 లక్షల ఎకరాలు.. 84 వేల ఎకరాల్లోనే నాట్లు పూర్తి
- జిల్లాలో సగటున -37 శాతం లోటు వర్షపాతం
- 17 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు
- ప్రాజెక్టుల్లో అంతంత మాత్రంగా నీటి నిల్వలు... నిండని చెరువులు
- ఆందోళనలో రైతాంగం

జిల్లాలో ఇప్పటి వరకు సాగైన పంటలు

వరి	84245ఎకరాలు
పత్తి	157649 ఎకరాలు
మక్క	140 ఎకరాలు
కంది	641 ఎకరాలు
పెసర	453 ఎకరాలు
మినుములు	22 ఎకరాలు

జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన సగటు వర్షాపాతం

మండలం	కురువాల్సింది	కురిసింది	లోటు శాతం
జన్నారం	610.2	414.1	-32.0
దండెపల్లి	552.2	343.3	-38.0
లక్షెట్టిపేట	523.4	314.6	-40.0
హాజీపూర్	584.9	357.3	-39.0
కాసిపేట	517.7	408.8	-21.0
తాండూర్	512.4	398.8	-22.0
భీమిని	563.6	527.3	-6 (సాధారణం)
కన్నెపల్లి	572.9	435.2	-24.0
వేమనపల్లి	545.1	271.5	-50.0
నెన్నెల	580.7	324.1	-44.0
బెల్లంపల్లి	521.9	408.4	-22.0
మందమర్రి	550.8	314.8	-43.0
మంచిర్యాల	576.4	340.9	-41.0
నస్పూర్	578.3	341.1	-41.0
జైపూర్	560.5	348.4	-38.0
భీమారం	536.3	282.7	-47.0
చెన్నూరు	583.8	255.8	-56.0
కోటపల్లి	562.2	276.6	-51.0
జల్లా సగటు	557.4	353.5	-37.0

నెన్నెల/హాజీపూర్ ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. వరినారు మడులు ముదిరి పోతున్నాయని, నాటేతలకు అదనుదాటి పోతోందని దిగులు చెందుతున్నారు. అడపదడప కురిసే చినుకులు ఆరుతడి పంటల కు జీవం పోస్తున్నా, వరి సాగు మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ప్రాజెక్టుల్లో అంతంత మాత్రంగా నీటి నిలువలు ఉండగా, చెరువులు, కుంటలు నీరులేక వెలవెల బోతున్నాయి. ఆగస్టు 20నాటికి వరినాట్లు పూర్తి కావాల్సి ఉండగా, జిల్లాలో 50శాతం మాత్రమే నాటేతలయ్యాయి. జూన్ 1నుంచి శుక్రవారం వరకు జిల్లా సాధారణ వర్షపాతం 557.4శాతం కాగా 353.5శాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే-37శాతం తక్కువ అని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలోని భీమిని మండలం తప్ప మిగతా 17 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

● ముదిరిపోతున్న నారుమడులు

జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యం కాగా వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం ఇప్పటికి 84,245 ఎకరాల్లో మాత్రమే నాట్లు వేసుకున్నారు. బోరు నీటి సౌకర్యం ఉన్నవారు, ప్రధాన కాలువలకు దగ్గర ఉన్న రైతులు మాత్రమే నాట్లు వేసుకోగా, మిగతా రైతులు నాట్లు వేసేందుకు ధైర్యం చేయడం లేదు. ఫలితంగా వందల ఎకరాల ఆయకట్టు పొలాలు బీళ్లుగా దర్శనం ఇస్తున్నాయి. కొందరి నారుమడులు ఎండి పోగా, మిగతావా రివి ముదిరిపోతున్నాయి. భీమిని, తాండూరు, కాసిపేట మండలాల్లో ఇప్పటికి వరినాట్లు 200ఎకరాలు కూడా దాటలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. సాధార ణంగా 20రోజుల నుంచి నెలరోజుల వయసు గల లేత నారు వేసుకుంటే ఆశించిన దిగుబడులు వస్తాయి. ముందుగా విత్తనాలు వేసుకున్న రైతుల నారు వయసు నెలన్నర దాటి ముదిరిపోయింది. ఆ నారు వేసు కుంటే పిలుకలు రావని. వేల రూపాయలు ఖర్చు చేసి ముదురు నారు వేసిన ప్రయోజనం ఉండదని రైతు లంటున్నారు. వర్షం పడక పోతుందా అనే దింపుడు కళ్లం ఆశతో కొందరు రైతులు మరోసారి విత్తనాలు చల్లుకుంటున్నారు. మరికొందరు ప్రత్యామ్నాయ పంటలు వేయాలనే ఆలోచనలో ఉన్నారు.

● నిండని చెరువులు.. కుంటలు

వేసవి ఎండలకు ఎండిన చెరువుల్లో ఇంతవరకు నీరు చేర లేదు. ప్రాజెక్టుల్లో సైతం ఆశించిన స్థాయి నీటి నిల్వలు రాలేదు. భారి వర్షాలు కురిసి వరదలు పారితే తప్ప కుంటలు, చెరువులు, ప్రాజెక్టులకు నీరు చేరదు. రెండు నెలల..

(తరువాయి 7లో)

డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

● మంచిర్యాల ఏసీపీ ప్రకాష్



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ ప్రకాష్

లక్షెట్టిపేట, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వాహన డ్రైవర్లు ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఏసీపీ ప్రకాష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాలులో లక్షెట్టిపేట పోలీ సుల ఆధర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడుపకూడదని వాహనాలు నడిపే సమయంలో వాహన పత్రాలను వాహనం వెంట ఉంచుకో వాలన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లు తమ విధులను అంకిత బావంతో చేయాలని స్కూల్ పిల్లల జీవితాలు తమ చేతుల్లో ఉన్నాయన్న విషయం గమనించాలన్నారు. అనంతరం బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్ రాజును ఏ సీపీ శాలువాతో సన్మానించారు. లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్, ఎస్సై-2రామయ్య, దండేపల్లి ఎస్సై తహసీయోద్దీన్‌తో పాటు సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి సీతక్క



ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావును పరామర్శిస్తున్న మంత్రి సీతక్క

మంచిర్యాల, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): కాలికి గాయంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావును శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు

చెన్నూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రైతులకు అధిక ధరలకు ఎరువులు అమ్మడం, ఇతర ప్రొడక్టులు లింక్‌లుచేసి అమ్మితే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చత్రునాయక్ సూచించారు. మండలంలోని కిష్టంపేట గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం చెన్నూరు డివిజన్‌పరిధిలోని ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఎరువుల దుకాణంలో స్టాక్ నిల్వలు, ధరల పట్టిక రైతులకు కనబడేలా ఉంచాలన్నారు. పారిశ్రామిక ప్రయోజనాలకు యూరియా అమ్మకూడదని తెలిపారు. ఏడీఏ బానోత్ ప్రసాద్, ఏఈవో లు యామిని, మార్క్ గ్లాడ్ స్టన్, సుధాకర్, కిరణ్మయి, సాయికృష్ణ, ఏఈవోలు పాల్గొన్నారు.

సైబర్ నేరానికి పాల్పడిన నలుగురి అరెస్టు



నిందితుల అరెస్టు చూపిస్తున్న మంచిర్యాల ఏసీపీ ప్రకాష్

జన్నారం, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రాష్ట్రంలోనే ప్రకంపనలు రేపిన సైబర్ కేసులో మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ఓ ఇంటిలో అక్రమంగా సిమ్ బాక్స్‌ను ఏర్పాటు చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాలోని మరో నలుగురిని అరెస్టు చేసినట్లు మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాశ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా కొమురాడమండలం సీతమ్మపురం గ్రామానికి చెందిన బోను దేవర్ధన్, అదే జిల్లా కోమటిపల్లి గ్రామానికి చెందిన మోతి సింహాద్రి, పార్వతిపురం జిల్లాకు చెందిన కొటనూరు జగదీశ్, అదే జిల్లాకు చెందిన ఇప్పలపల్లిగ్రామానికి చెందిన లక్కోజీ తేజాలను శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఇదే కేసులో గతనెల 30న జన్నారం మండల కేంద్రంలో మరో ముగ్గురిని అరెస్టు రిమాండ్‌కు తరలించామని ఈ కేసులో నేరస్తులను పట్టుకున్న లక్షెట్టిపేట సీఐరమణ మూర్తి, జన్నారం, లక్షెట్టిపేట, దండేపల్లి ఎస్ఐలు అనూష, సురేశ్, తహసీసోద్దీన్‌లను అభినందించారు.



మత్స్య కారులకు చిక్కిన భారీ చేప

హాజీపూర్, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా హాజీపూర్‌లో మత్స్యకారుల వలకు శుక్రవారం భారీ చేప చిక్కింది. మండలంలోని గుడిపేట వద్దగల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్దకు శుక్రవారం వేటకు వెళ్లిన స్థానిక మత్స్యకారులకు 18కిలోల బరువుగల రెండు బొచ్చె చేపలు చిక్కాయి. ఒక్కో చేప 18కిలోల బరువు ఉండడంతో మత్స్యకారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గతంలో 15కిలోల వరకు ఉండే చేపలు మాత్రమే చిక్కాయని, ఇప్పుడు 18కే జీల బరువు ఉన్న బొచ్చె చేప వలకు చిక్కడం ఇదే మొదటిసారి అని మత్స్య కారులు తెలిపారు. కిలో రూ.200 చొప్పున విక్రయించారు.

సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టాలి

● కలెక్టర్ కుమార్ దీపక్



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

కోటపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఇందుకు గాను గ్రామాల్లో ము మ్మరంగా పారిశుధ్య పనులను చేపట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. సీజనల్‌వ్యాధులు వ్యాప్తి చెంద కుండా పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలం దించాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలోని వార్డులను పరి శుభ్రంగా ఉంచాలని, వైద్యులు, సిబ్బంది విధులపట్ల సమయ పాలన పాటించాలని సూచించారు. బొప్పారం గ్రామంలో కొనసా గుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆయన ప్రహరీ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సంద ర్శించిన కలెక్టర్ వంటశాల, తరగతి గదులు, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, మూత్రశాలలు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. 6,7 తరగతుల విద్యార్థినులకు గణితం సబ్జెక్టుపై బోధించిన కలెక్టర్ పలు ప్రశ్నలు అడిగి విద్యార్థినుల సామర్థ్యాలను అంచనా వేశారు. చివరగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులు, రిజిష్టర్‌లను పరిశీలించారు. భూభా రతి రెవెన్యూ సదస్సులో అందిన దరఖాస్తులను పరిశీ లించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు విధుల పట్ల బాధ్యత గా వ్యవహ రించాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాఘవేందర్‌రావు, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

హర్ ఘర్ తిరంగాతో దేశ భక్తిని చాటాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి) : హర్ ఘర్ తిరంగాతో దేశ భక్తిని చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి జాతీయ నాయకుని విగ్రహాన్ని శుభ్రం చేయాలని, ఈ నెల 14న ప్రతి మండల కేంద్రంలో స్మృతిదివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమర యోధులను సత్కరించి వారి ఆశీర్వాదం పొందాలన్నారు. దేశభక్తి ప్రతి ఒక్కరిలో పెంపొందేలా నినాదాలు చేస్తూ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, అశోక్ వర్ధన్, తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

పాఠశాల సమయానికి అనుగుణంగా బస్సులను నడిపించాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల ఆర్టీసీ డీపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. బస్సులు ఆలస్యంగా వస్తుండడంతో పాఠశాలకు వెళ్లే సమయం దాటి పోతుందని దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. మంచిర్యాల నుంచి మందమర్రి, ఆవడం మీదుగా భీమారం, మందమర్రి మోడల్ స్కూల్, తదితర పాఠశాలల సమయానికి ఆర్టీసీ బస్సులను నడిపించాలన్నారు. నాయకులు నిఖిల్, మంజునాథ్ పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాకు అంతరాయం

మంచిర్యాలక్రైం, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణంలో ఆది, సోమవారం మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగు తుందని మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లంపల్లి పంప్ హౌజ్ వద్ద అమృత్‌స్కీంలో కొత్తగా వేసిన పైపులైన్‌ను కలుపుతున్న సందర్భంగా మంచిర్యాల పట్టణంలో ఆదివారం సాయంత్రం, సోమవారం ఉదయం మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని కమిషనర్ తెలిపారు.

108 అంబులెన్స్ తనిఖీ

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలో వుక్రవారం 108,102, 1962 అంబులెన్స్ వాహనాలను రాష్ట్ర 108 ప్రధాన కార్యాలయం ఉన్నతస్థాయి అధికారి భాగీష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని అత్యాధునిక 108అంబులెన్స్ వాహనం పనితీరును పరిశీలించారు. వాహనంలో ఉన్న మందులు, మెడికల్ ఎక్విప్‌మెంట్, రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. అంబులెన్స్ వాహనంలో ప్రజలకు అత్య వసర వైద్య సేవలందించడంలో ముందున్నాయన్నారు.

సిబ్బంది పనితీరును మెచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనే జర్ స్వామాట్, కార్యని ర్వహణ అధికారి సంపత్, రాజశేఖర్, లింగా చారి, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

రాఖీ పండగ సందర్భంగా బస్టాండ్‌లో రద్దీ



మంచిర్యాలలో కిక్కిరిసిన ప్రయాణికులు

● అదనంగా 14 ప్రత్యేక బస్సులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రాఖీ పండగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో రద్దీ పెరిగింది. ఇందులో భాగంగా ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ యాజమాన్యం జిల్లాలో పలు ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నారు. హైద్రాబాద్‌కు వెళ్లేందుకు 14 ప్రత్యేక బస్సులను సమకూర్చినట్లు డీఎం శ్రీనివాస్ తెలిపారు. సాధారణ రోజుల్లో హైద్రాబాద్‌కు రూ. 500 ఉండగా, పండగ రోజున రూ. 680చార్జీ కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. విధులు నిర్వహించే కండక్టర్లకు, డ్రైవర్లకు అదనంగా బాధ్యతలు అప్పగించామని, అదనంగా బస్సులను కేటాయించి వారికి ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఏర్పాట్లను చేసినట్లు డీఎం పేర్కొన్నారు. ప్రయాణికులు సురక్షితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు.

బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

● మంచిర్యాల డీసీపీ భాస్కర్

దండేపల్లి ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులపట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. శుక్రవారం దండేపల్లి పోలీసుస్టేషన్‌ను ఏసీపీ ప్రకాష్‌తో కలిసి స్టేషన్‌రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్‌లను వాటి రికార్డులను తనిఖీ చేశారు. పీడీఎస్ రైస్ అక్రమరవాణా, గంజాయి, గుడుంబా రవాణాపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసే వారిని ఉపేక్షించేది లేదన్నారు. వారిపై పీడీయాక్ట్ అమలు చేస్తామన్నారు. ప్రజల్లో పోలీసులపట్ల గౌరవ మర్యాదలు పెంపొందించేలా పోలీసులు వ్యవహరించాలన్నారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్‌ఆఫ్‌యాక్షన్ ప్రజలతో ఫిర్యాదు దారులతో ఎలా ప్రవర్తిస్తున్నరనిదానిపై ఆరా తీశారు.